

ఫతేనగర్: గణనాథుడి పూజల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



బాలానగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్



బాలానగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ



కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని చైతన్య రెసిడెన్సీలో మట్టి గణపయ్యకు చిన్నారుల పూజలు



ఫతేనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

ఆరో రోజూ.. అదే జోరు



ఛత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణనాథుడి పూజలో పాల్గొన్న నిర్వాహకులు

వినాయక నవరాత్రి ఉత్సవాలు కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆరో రోజు కూడా అదే జోరుతో కొనసాగుతున్నాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, బాలానగర్, ఫతేనగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, అల్లాపూర్, హైదర్‌నగర్‌లోని ప్రతి వీధి, ప్రతి బజారులో గణనాథుని విగ్రహాల వద్ద భక్తి, ఆనందం, ఆరాధనల సమ్మేళనం అలరారుతోంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, హారతులు, భక్తజనాన్ని ఆహ్లాదపరుస్తున్నాయి. పూజల అనంతరం భక్తులకు లడ్డూ, పులిహోర, చక్కెర పొంగల్ వంటి ప్రసాదాలను నిర్వాహకులు పంపిణీ చేస్తున్నారు. సోమవారం రోజున పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోయిన్ చెరువులో వినాయకులను నిమజ్జనం చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, మాధవరం రోజాదేవి, దొడ్ల వెంకటేష్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు, మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి ఆకుల రామారావు తదితరులు పాల్గొన్నారు. *- కూకట్‌పల్లి జోన్ బృందం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి)*



బాలానగర్: వినాయక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి



మల్లికార్జున్‌నగర్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్



బోయిన్ చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది



సేవాలాల్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లంబోధరుడితో మండపం నిర్వాహకులు



నిమజ్జనానికి ముందు బుజ్జి గణపతితో మహిళలు



కూకట్‌పల్లి: బాలాజీనగర్ ఎంఐజీలో నిమజ్జనానికి తరలుతున్న బొజ్జ గణపయ్యలతో భక్తులు



కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య పూజలో పాల్గొన్న మహిళలు, స్థానికులు



బాలానగర్‌లో వినాయకుడిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యుగంధర్‌రెడ్డి



పర్వత్‌నగర్‌లో బీఆర్ఎస్ నేత బ్రహ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడు



కమలాప్రసన్ననగర్‌లో భక్తులకు అన్నం వడ్డిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



శంషిగూడలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సతీష్‌రావు

ప్రజావాణికి 11 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజావాణికి టౌన్‌ప్లానింగ్ విభాగంలో 7, ఇంజనీరింగ్ విభాగంలో 3, రెవెన్యూ విభాగానికి ఒకటి చొప్పున మొత్తం 11 ఫిర్యాదు వచ్చాయని చెప్పారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రజావాణి అనంతరం ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు.

బీసీలకు అండగా కాంగ్రెస్

- పార్టీ సీనియర్ నాయకుడు గణేశ్‌నేత



మాట్లాడుతున్న జిల్లా గణేష్‌నేత

హైదర్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంటుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేశ్‌నేత అన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర మంత్రులు కృషి చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముగిసిన శాతవాహన నగర్ సొసైటీ ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన నగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌కు ఆదివారం రాత్రి ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 9 పదవులకు ఎన్నికలు నిర్వహించగా.. ఓపెన్ కేటగిరీలో 12 మంది, ఉమెన్ కేటగిరీలో 4, ఎస్సీ ఎస్టీ కేటగిరీలో ఇద్దరు చొప్పున పోటీ పడ్డారు. తొలిసారి జరిగిన సొసైటీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటేశారు. ఒకట్రెండు రోజుల్లో నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తామని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించినట్లు నిర్వాహకులు ఉమాదేవి తెలిపారు. ఉమాశ్రీవాణి కళానికేతన్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ కమలాప్రసన్ననగర్‌లో ఆదివారం రాత్రి శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉమాదేవి మాట్లాడుతూ, భావి తరాలకు నాటకాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాకారుల నైపుణ్యాన్ని గుర్తిస్తూ ప్రభుత్వాలు వీలైన సమయాల్లో నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఉమాదేవి కోరారు.

స్వదేశీ వస్తువులనే వాడాలి: మాజీ కార్పొరేటర్

ఫతేనగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడాలని బీజేపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను వాడాలని సూచించారని, ఆయన సూచన మేరకు అందరం స్థానిక వస్తువులను వాడుదామని అన్నారు. మోదీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దేశ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయండి



అల్లాపూర్ డివిజన్‌లోని ప్రధాన రహదారి నుంచి లక్ష్మీనగర్ మలుపు వద్ద మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

- అల్లాపూర్, (ఆంధ్రజ్యోతి)

జేఎన్‌టీయూ హాస్టళ్లను తనిఖీ చేసిన వీసీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని బాలుర హాస్టళ్లలో వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కిన్నెర బాలుర హాస్టల్ కిచెన్, డైనింగ్ హాల్ సౌకర్యాన్ని పరిశీలించి, కిచెన్ సామగ్రి నాణ్యత, వడ్డించే ఆహారం గురించి ఆరా తీశారు. అనంతరం తల్లిదండ్రులతో వీసీ మాట్లాడారు. హాస్టళ్ల నిర్వహణ, అందుతున్న సేవల గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్లు, కళాశాల, యూనివర్సిటీ అధికారులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఇంట్లో తయారుచేసిన ఆహారంతో సమానంగా భోజనం ఉందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్ల తనిఖీలో రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురాం, వార్డెన్లు సత్యనారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



కిన్నెర హాస్టల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో రిజిస్ట్రార్ తనిఖీలు..

బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాస్‌వర్క్‌ను పర్యవేక్షించేందుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. తరగతుల నిర్వహణ, బోధనకు సంబంధించిన సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్‌ను 'ర్యాగింగ్-ఫ్రీ'గా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. టైమ్‌టేబుల్ ప్రకారం క్లాస్‌వర్క్ నడుస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ వెంట వైస్ ప్రిన్సిపాల్ రఘురాం ఉన్నారు.

జేఎన్‌టీయూ జట్టుకు గవర్నర్ అభినందన..

జేఎన్‌టీయూ విద్యార్థుల బృందం సోమవారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫార్ములా స్టైల్ ఎలక్ట్రికల్ వెహికిల్‌పై తాము చేస్తున్న పరిశోధన 'టీమ్ హెక్సావాట్స్ రేసింగ్' డిజైన్‌ను వివరించారు. ఫార్ములా భారత్-2026లో 'ఎలక్ట్రిక్ వెహికల్ కేటగిరీ' కింద అర్హత సాధించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఫార్ములా భారత్ రేస్‌లో పాల్గొనే 39 విద్యార్థి బృందాలతో తమ జట్టు పోటీ పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను గవర్నర్ జిష్ణుదేవ్, వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు అభినందించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు: ఎంఈఓ హరిచందర్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాలానగర్ మండల విద్యాధికారి హరిచందర్ ఆకాంక్షించారు. ఓల్డుబోయినపల్లిలోని హస్మత్‌పేట ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాలానగర్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. విద్యార్థులకు పోషక విలువలున్న ఆహారం అందించే కార్యక్రమంలో భాగంగా త్వరలో రాగిజావ అందజేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటిస్తూ ఏకాగ్రతతో చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి ఎంఈఓ హరిచందర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ హరిచందర్

ఇందిరానగర్ బస్తీలో బీఆర్ఎస్ ఆటలు చెల్లవు

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యుగంధర్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇందిరానగర్ బస్తీలో ఇక బీఆర్ఎస్ నాయకుల ఆటలు చెల్లవని, బస్తీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల కాలం నుంచి బస్తీలో నివాసమున్న పేద గుడిసె వాసులకు కాకుండా వేరే ప్రాంతానికి చెందిన వారికి స్థలాలు విక్రయిస్తూ కొందరు నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తమకు తెలిసిందని అన్నారు. గణేష్ నిమజ్జనాల అనంతరం కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి గడప గడపకు వెళ్లి అసలైన లబ్ధిదారులకు మేలు జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కొందరు తమ ఇష్టారీతిగా వ్యవరిస్తున్నారని, సదరు నేతల ఆటలిక చెల్లవని యుగంధర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో బస్తీ నాయకులతో కలిసి పర్యటిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యుగంధర్‌రెడ్డి

ఈ కేవైసీ తప్పనిసరి: సివిల్ సప్లై అధికారి కల్యాణ్

బాలానగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరుకులు పొందేందుకు ఈ కేవైసీ తప్పనిసరి అని బాలానగర్ సివిల్ సప్లై అధికారి కల్యాణ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ పునః ప్రారంభమైందని, ఈ నెల 15 వరకు రేషన్ పంపిణీ ఉంటుందని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 18.65లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని, 13.19 లక్షల మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారని తెలిపారు. మిగతా వారు త్వరగా రేషన్ డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని అధికారి కల్యాణ్ సూచించారు.



మూసాపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నాయకులు

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

- బీజేపీ కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు సోమవారం మూసాపేటలోని మోతీనగర్ కూడలిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ, దేశంలో మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తారని అన్నారు. రాజకీయంగా విమర్శలు ఉండాలే తప్పా వ్యక్తిగత దూషణలు సరికావని అన్నారు. ప్రధాని మోదీ తల్లిని దూషించినందుకు రాహుల్‌గాంధీ వెంటనే ఎంపీ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని మహేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు స్వామి, మల్లేశ్‌గౌడ్, సద్గుణారెడ్డి, నాగరాజు, సతీష్‌చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 27, వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, కాకరకాయ 27, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 40, క్యారెట్ 43, గోబిపువ్వు 25, దొండకాయ 40, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 23, సొరకాయ 20, పొట్లకాయ 45, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు

చందానగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. మ్యాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం చందానగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు హరికృష్ణ, సోయేల్, సరిత పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఉప కమిషనర్ ప్రశాంతి

అక్రమ నిర్మాణాలపైనే అధిక ఫిర్యాదులు

గచ్చిబౌలి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలపై అధికారులకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. అయినప్పటికీ అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటున్న సంఘటనలు కనిపించడం లేదు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉపకమిషనర్ ప్రశాంతి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వచ్చిన పది ఫిర్యాదుల్లో ఆరు అక్రమ నిర్మాణాలపైనే ఉన్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పని ఒత్తిడి, సిబ్బంది కొరత అంటూ కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జీహెచ్‌ఎంసీకి ఖజానాకు గండిపడటమే కాకుండా భవిష్యత్‌లో ఈ నిర్మాణాలతో ప్రమాదం లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి..

చందానగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అధికారులకు సూచించారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 11 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఉపకమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంసీలు, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఉప కమిషనర్ శశిరేఖ

మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు

చందానగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. మ్యాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం చందానగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. సుమారు 100 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు హరికృష్ణ, సోయేల్, సరిత పాల్గొన్నారు.



నల్లగండ్ల అపర్ణ సరోవర్ గణపతి లడ్డూను రూ.13,02000లకు దక్కించుకున్న రాజేష్‌వర్మరాజు, ఆయన కుటుంబ సభ్యులు

గణేశ్ లడ్డూ@ రూ.13 లక్షలు

గచ్చిబౌలి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల అపర్ణ సరోవర్ గణేష్ లడ్డూ వేలం పాటలో రూ.13 లక్షలు పలికింది. పోటాపోటీగా సాగిన వేలం పాటలో సరోవర్‌లో నివసించే రాజేష్‌వర్మరాజు రూ.13,02000లకు దక్కించుకున్నారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులైన శాంతిప్రియ, ఉమేష్‌వర్మ, యశ్వంత్ ఆనందోత్సాహాలతో లడ్డూను తీసుకున్నారు.

శ్రీనివాస్‌నగర్‌లో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ శ్రీనివాస్‌నగర్‌లో బీఎంఆర్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను మురహరిరావు దంపతులు రూ.1,01116లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రెసిడెన్సీ వెల్ఫేర్ సభ్యులు వారిని ఘనంగా జన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు రమేష్, మహేందర్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



నల్లగండ్ల అపర్ణ సైబర్‌జోన్ గణేశుడి లడ్డూను రూ.3.20 లక్షలకు దక్కించుకున్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి



శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్‌లో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

శరణాలయ్యా.. బొజ్జ గణపయ్యా..!



హెచ్‌సీయూలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, హెచ్‌సీయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. బసుత్కార్ జగదీశ్వర్‌రావు



శుభోదయ కాలనీలో వినాయకుడి లడ్డూను రూ.1.41 లక్షలకు పాడుకున్న నవీన్‌కుమార్



శంషిగూడలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



శాంతినగర్ వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న ఉరిటి వెంకట్రావు

గచ్చిబౌలి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మండపాల్లో పూజలు, అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు, నిమజ్జన కార్యక్రమాలతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. శేరిలింగంపల్లి నల్లగండ్ల అపర్ణ సైబర్‌జోన్ గణేష్ లడ్డూను వేలం పాటలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి విజయ్‌భాస్కర్‌రెడ్డి రూ.3.20లక్షలకు దక్కించుకున్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి పూజలు చేశారు. గోపీచెరువు వద్ద అధికారులు ఏర్పాటు చేసిన కొలనులో గణనాథుడి విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేశారు.

శాంతినగర్‌లో..

చందానగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం హఫీజ్‌పేట్ డివిజన్ శాంతినగర్ వినాయక మండపంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు.

హెచ్‌సీయూలో..

రాయదుర్గం, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, హెచ్‌సీయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, సాయికిరణ్, ప్రణీత్, జయకర్, నవీన్, నిఖిల్, హేమంత్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శుభోదయ కాలనీలో..

చందానగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శుభోదయ కాలనీ వినాయకుడి లడ్డూకు సోమవారం వేలం పాట జరిగింది. పెద్ద లడ్డూను రూ.1లక్ష 41 వేల 116లకు తుమ్మిన నవీన్‌కుమార్, చిన్న లడ్డూను బిట్ల శ్రీకాంత్‌రెడ్డి కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిగ్ అన్న, ఉపాధ్యక్షుడు వీరారెడ్డి, జనరల్ సెక్రటరీ బిట్ల శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీల్లో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లో గణేశ్ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. కాలనీల్లో ఏర్పాటు చేసిన ఆయా మండపాల వద్ద ప్రజాప్రతినిధులు, భక్తుల సందర్శనతో సందడి వాతావరణం నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో మండపాల్లో, ఇళ్లలో పూజించిన గణనాథులను నిమజ్జన ప్రాంతాలకు తరలిస్తున్నారు. వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రీక్షాపుల్లర్స్ కాలనీలో వినాయక మండపాల వద్ద కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్-2, శంషిగూడలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఆల్విన్‌కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పూజలు చేశారు.

ఊపందుకున్న నిమజ్జనాలు



శేరిలింగంపల్లి గోపీ చెరువులో గణేశుడి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న భక్తులు

గచ్చిబౌలి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లలో వినాయక నిమజ్జనాలు జోరందుకున్నాయి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సర్కిల్ పరిధిలో ఆరు నిమజ్జన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐదో రోజు 2,645 విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేశారు. దుర్గంచెరువు, మల్కంచెరువు, నల్లగండ్ల గోపీచెరువు వద్ద నిమజ్జనాలు జోరుగా సాగుతున్నాయి. ప్రజలు తమ ఇళ్లలో ప్రతిష్ఠించుకున్న విగ్రహాలతో పాటు మండపాల్లో ఏర్పాటు చేసిన చిన్న విగ్రహాలు 860 వరకు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆదివారం దుర్గంచెరువులో 65 భారీ విగ్రహాలు నిమజ్జనం చేయగా, సుమారు 400లకు పైగా చిన్న మట్టి విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా మల్కంచెరువులో చిన్నవి, పెద్దవి కలిపి మొత్తం 598 విగ్రహాలను నిమజ్జనం చేశారు. నల్లగండ్ల పెద్దచెరువులో 440 చిన్న విగ్రహాలు కాగా ఐదు అడుగుల విగ్రహాలు 45 ఉన్నట్లు తెలిపారు. గోపీచెరువులో తక్కువగా నిమజ్జనాలు జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. చాకలివానికుంటలో సైతం నిమజ్జనాలు జోరుగా సాగుతున్నాయని ఉపకమిషనర్ ప్రశాంతి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా, నిమజ్జనాలు జరిగే ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.



గోపన్‌పల్లి జర్నలిస్ట్ కాలనీ హౌసింగ్ సొసైటీలో ఏర్పాటు చేసిన గణేశ్ లడ్డూను వేలంలో దక్కించుకున్న సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్‌రావు



గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న గోపన్‌పల్లి జర్నలిస్ట్ కాలనీ హౌసింగ్ సొసైటీ సభ్యులు

ఘనంగా గోపన్‌పల్లి జర్నలిస్ట్ కాలనీ గణేశుడి నిమజ్జనం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లి జర్నలిస్ట్ కాలనీ హౌసింగ్ సొసైటీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేశారు. ఐదు రోజుల పాటు కొనసాగిన పూజల్లో ప్రతిరోజూ 3 జంటలు వినాయకుడి మండపంలో కూర్చుని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆరో రోజు సోమవారం నిర్వహించిన వేలం పాటలో సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్‌రావు లడ్డూను దక్కించుకున్నారు. నిమజ్జనం సందర్భంగా కాలనీ వీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు అన్నదానం చేసిన అనంతరం గోపనపల్లి చెరువులో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకల్లో సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు, కార్యదర్శి రవీంద్రబాబు, ట్రెజరర్ మహేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రెటరీ భాగ్యలక్ష్మీ, కార్యవర్గ సభ్యులు వెంకటాచారి, హష్మీ, కమలాకరాచార్యులు పాల్గొన్నారు.

ఈ కేవైసీ తప్పనిసరి: సివిల్ సప్లై అధికారి కల్యాణ్

బాలానగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరుకులు పొందేందుకు ఈ కేవైసీ తప్పనిసరి అని బాలానగర్ సివిల్ సప్లై అధికారి కల్యాణ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ పునః ప్రారంభమైందని, ఈ నెల 15 వరకు రేషన్ పంపిణీ ఉంటుందని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 18.65లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని, 13.19 లక్షల మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారని తెలిపారు. మిగతా వారు త్వరగా రేషన్ డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని అధికారి కల్యాణ్ సూచించారు.



మూసాపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నాయకులు

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

● బీజేపీ కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు సోమవారం మూసాపేటలోని మోతీనగర్ కూడలిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ, దేశంలో మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తారని అన్నారు. రాజకీయంగా విమర్శలు ఉండాలే తప్పా వ్యక్తిగత దూషణలు సరికావని అన్నారు. ప్రధాని మోదీ తల్లిని దూషించినందుకు రాహుల్‌గాంధీ వెంటనే ఎంపీ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని మహేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు స్వామి, మల్లేశ్‌గౌడ్, సద్గుణారెడ్డి, నాగరాజు, సతీష్‌చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరానగర్ బస్తీలో బీఆర్ఎస్ ఆటలు చెల్లవు

● కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యుగంధర్‌రెడ్డి



బస్తీ నాయకులతో కలిసి ఇందిరానగర్‌లో పర్యటిస్తున్న యుగంధర్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇందిరానగర్ బస్తీలో ఇక బీఆర్ఎస్ నాయకుల ఆటలు చెల్లవని, బస్తీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల కాలం నుంచి బస్తీలో నివాసమున్న పేద గుడిసె వాసులకు కాకుండా వేరే ప్రాంతానికి చెందిన వారికి స్థలాలు విక్రయిస్తూ కొందరు నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తమకు తెలిసిందని అన్నారు. గణేష్ నిమజ్జనాల అనంతరం కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి గడప గడపకు వెళ్లి అసలైన లబ్ధిదారులకు మేలు జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కొందరు తమ ఇష్టారీతిగా వ్యవరిస్తున్నారని, సదరు నేతల ఆటలిక చెల్లవని యుగంధర్‌రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు మధుగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించినట్లు నిర్వాహకులు ఉమాదేవి తెలిపారు. ఉమాశ్రీవాణి కళానికేతన్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ కమలాప్రసన్ననగర్‌లో ఆదివారం రాత్రి శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉమాదేవి మాట్లాడుతూ, భావి తరాలకు నాటకాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాకారుల నైపుణ్యాన్ని గుర్తిస్తూ ప్రభుత్వాలు వీలైన సమయాల్లో నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఉమాదేవి కోరారు.

జేఎన్‌టీయూ హాస్టళ్లను తనిఖీ చేసిన వీసీ



కిన్నెర హాస్టల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని బాలుర హాస్టళ్లలో వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కిన్నెర బాలుర హాస్టల్ కిచెన్, డైనింగ్ హాల్ సౌకర్యాన్ని పరిశీలించి, కిచెన్ సామగ్రి నాణ్యత, వడ్డించే ఆహారం గురించి ఆరా తీశారు. అదే సమయంలో తమ పిల్లల కోసం వచ్చిన తల్లిదండ్రులతో వీసీ మాట్లాడారు. హాస్టళ్ల నిర్వహణ, అందుతున్న సేవల గురించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్‌లతో పాటు కళాశాల, యూనివర్సిటీ అధికారులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఇంట్లో తయారుచేసిన ఆహారంతో సమానంగా భోజనం ఉందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్ల తనిఖీలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురాం, వార్డెన్లు సత్యనారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో రిజిస్ట్రార్ తనిఖీలు

బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాస్‌వర్క్‌ను పర్యవేక్షించేందుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. తరగతుల నిర్వహణ, బోధనకు సంబంధించిన సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్‌ను 'ర్యాగింగ్-ఫ్రీ'గా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. టైమ్‌టేబుల్ ప్రకారం క్లాస్‌వర్క్ నడుస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ వెంట వైస్ ప్రిన్సిపాల్ రఘురాం ఉన్నారు.

జేఎన్‌టీయూ జట్టుకు గవర్నర్ అభినందన

జేఎన్‌టీయూ విద్యార్థుల బృందం సోమవారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫార్ములా స్టైల్ ఎలక్ట్రికల్ వెహికిల్‌పై తాము చేస్తున్న పరిశోధన 'టీమ్ హెక్సావాట్స్ రేసింగ్' డిజైన్ గురించి వివరించారు. ఫార్ములా భారత్-2026లో 'ఎలక్ట్రిక్ వెహికల్ కేటగిరీ' కింద అర్హత సాధించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఫార్ములా భారత్ రేస్‌లో పాల్గొనే 39 విద్యార్థి బృందాలతో తమ జట్టు పోటీ పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను గవర్నర్ జిష్ణుదేవ్, వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు అభినందించారు.

ముగిసిన శాతవాహన నగర్ సొసైటీ ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌కు ఆదివారం రాత్రి ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 9 పదవులకు ఎన్నికలు నిర్వహించగా.. ఓపెన్ కేటగిరీలో 12 మంది, ఉమెన్ కేటగిరీలో 4, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో ఇద్దరు చొప్పున పోటీ పడ్డారు. తొలిసారి జరిగిన సొసైటీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటేశారు. ఒకట్రెండు రోజుల్లో నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తామని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.

స్వదేశీ వస్తువులనే వాడాలి

ఫతేనగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడాలని బీజేపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. స్వదేశీ వస్తువులను వాడాలని ప్రధాని మోదీ సూచించారని, ఆయన సూచన మేరకు అందరం స్థానిక వస్తువులను వాడదామన్నారు. మోదీ నినాదాన్ని పాటించి దేశ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాపూర్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

షాపూర్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. సోమవారం షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తాలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు, బీఆర్ఎస్‌ను బదనాం చేసేందుకు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాటర్‌వర్క్స్ డీజీఎంకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సూరారంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

షాపూర్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కిలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం మెట్రో వాటర్ వర్క్స్ జీఎం మాధవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ షాపూర్‌నగర్, సంజయ్‌గాంధీనగర్, న్యూషాపూర్‌నగర్, కళావతినగర్ తదితర బస్తీల్లో 25 సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందనీ, బస్తీల్లో రోడ్లపై మురుగు నీరు వరదలా ప్రవహిస్తోందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పి. అంజయ్య, మధు, సత్యనారాయణ, నాగరాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న బాక్స్ నాలా నిర్మాణ పనులు

కైలాస్ హిల్స్ కాలనీ వాసులకు తీరనున్న వరద కష్టాలు

గాజులరామారం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కైలాస్ హిల్స్ కాలనీ వాసులకు వరద నీటి కష్టాలు త్వరలో తీరనున్నాయి. ప్రతీ ఏడాది వర్షాకాలంలో పై కాలనీల నుంచి వచ్చే వరద నీరు కైలాస్‌హిల్స్ కమాన్ రోడ్డు వద్ద నిలవడంతో చెరువును తలపిస్తోంది. దీంతో ఎల్లమ్మబండ నుంచి గాజులరామారం వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. సమస్య పరిష్కారానికి మహదేవపురం వార్డు ఆఫీసు నుంచి కైలాస్‌హిల్స్ రోడ్డులో ఓపెన్ నాలా నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తయితే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు అంటున్నారు.



రావినారాయణరెడ్డినగర్ రోడ్డుపై గుంతలు

రోడ్డుపై గుంతలు.. వాహనదారుల ఇబ్బంది

గాజులరామారం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై గుంతలు ఏర్పడి వారాలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం రావినారాయణరెడ్డినగర్‌లో వినాయక ఆలయ ప్రధాన రోడ్డుపై గుంతలు పడడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వాహదారులు జారిడిన సంఘటనలున్నాయి. రోడ్డుపై గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



డీసీ నర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

ప్రజావాణికి 8 దరఖాస్తులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి 8 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కుత్బుల్లాపూర్‌లో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 2, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాలకు ఒక్కొక్కటి, గాజులరామారం సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 3. ఇంజనీరింగ్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీలు నర్సింహ, మల్లారెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని రక్షించండి

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ భగత్ సింగ్‌నగర్‌లో ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కాలనీ మాజీ అధ్యక్షుడు డి. అల్లాభక్ష్ కోరారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ప్రజావాణిలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. భగత్‌సింగ్‌నగర్‌లోగల 3,025 గజాల ప్రభుత్వ స్థలం రోజురోజుకు కబ్జా అవుతోందన్నారు. స్థలంలో ఇటీవల అక్రమంగా నిర్మాణాలు వెలిశాయని వాటిని తొలగించాలని ఆయన కోరారు.

'వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి'లో సీట్ల దందాను అరికట్టాలి

దుండిగల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కాలేజీలో ఇంజనీరింగ్ సీట్లలో అక్రమాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. విజయరామారావు ఒక ప్రకటనలో ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించినా బీ-క్యాటగిరి, ఎన్ఆర్ఐ కేటగిరిలో సీట్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులకు ఆశపడి సీట్లు అమ్ముకుంటున్నారని, సీఎస్ఈ సీటుకు రూ. 25 లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. కాలేజీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



బాలాజీకాలనీలో వినాయకుడి పూజలో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్



జీడిమెట్ల గౌతమ్ మోడల్ స్కూల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు కార్తీక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు



గాజులరామారం చిత్తారమ్మ దేవినగర్‌లో వినాయక నిమజ్జన ఊరేగింపులో కోలాటం చేసిన మహిళలతో ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



వినాయక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లోని వినాయకులను నిమజ్జనానికి తరలించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మండపాల్లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. మరికొన్ని మండపాల వద్ద వినాయక లడ్డూలను వేలం వేశారు.



కొంపల్లి ఎన్‌సీఎల్ కాలనీలో వినాయక లడ్డూను రూ. 26,600లకు దక్కించుకున్న రజియా బేగం



సుభాష్‌నగర్ అయోధ్యనగర్‌లో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీసీసీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్



భగత్‌సింగ్ నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి తదితరులు



మల్లంపేటలో జయాత్రేయ ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్‌లో నిర్వహించిన వేలంపాటలో గణేశ్ లడ్డూను రూ.1,13,000కు దక్కించుకున్న సబితా జితేందర్‌రెడ్డి

శ్రీరాంనగర్‌లో రూ. 63 లక్షలతో సీసీ రోడ్డు

షాపూర్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. సోమవారం శ్రీరాంనగర్‌లో సుమారు రూ. 63 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



శ్రీరాంనగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

భూదేవిహిల్స్‌లో..

జీడిమెట్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భూ దేవిహిల్స్‌లో రూ. 65 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ కొలుకుల జగన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నానని అన్నారు.

కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, గణేష్, విఠల్ ముదిరాజ్, రాజు, మంజుల, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



భూదేవి హిల్స్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కె. జగన్



హెచ్ఎంటీ రోడ్డులో డంపింగ్ చేసిన నిర్మాణ వ్యర్థాలు



మహదేవపురం రోడ్డులో డంపింగ్ చేసిన చెత్తాచెదారం

రోడ్ల పక్కనే చెత్త, నిర్మాణ వ్యర్థాల డంపింగ్

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎంటీ రోడ్డు నిర్మాణ వ్యర్థాలకు నిలయంగా మారింది. ఇళ్ల నిర్మాణ వ్యర్థాలను టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన డంపింగ్ చేస్తున్నారు. వ్యర్థాలు, చెత్తను డంపింగ్ చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నా.. ప్రజల్లో రాని మార్పు

గాజులరామారం: స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా అధికారులు లక్షల రూపాయలు ఖర్చు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రజల్లో మార్పు రావడం లేదు. మహదేవపురం నుంచి దేవేందర్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో రాత్రివేళల్లో ప్రజలతోపాటు చికెన్ షాపుల నిర్వాహకులు చెత్త, వ్యర్థాలను పడేస్తున్నారు. వర్షాలకు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది.

రహదారి పక్కన చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మహదేవపురం కాలనీ వాసులు, వాహనదారులు కోరుతున్నారు.

జేఎన్‌టీయూ హాస్టళ్లను తనిఖీ చేసిన వీసీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని బాలుర హాస్టళ్లలో వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిన్నెర బాలుర హాస్టల్ కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, కిచెన్ సామగ్రి నాణ్యత, వడ్డించే ఆహారం గురించి ఆరా తీశారు. అదే సమయంలో తమ పిల్లల కోసం వచ్చిన తల్లిదండ్రులతో వీసీ మాట్లాడారు. హాస్టళ్ల నిర్వహణ, అందుతున్న సేవల గురించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్‌లతో పాటు కళాశాల, యూనివర్సిటీ అధికారులతో కలిసి వీసీ భోజనం చేశారు. ఇంట్లో తయారుచేసిన ఆహారంతో సమానంగా భోజనం ఉందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్ల తనిఖీలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురాం, వార్డెన్లు సత్యనారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌ను సందర్శించిన రిజిస్ట్రార్

బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాస్‌వర్క్‌ను పర్యవేక్షించేందుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌ను సందర్శించారు. తరగతుల నిర్వహణ, బోధనకు సంబంధించిన సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్‌ను 'ర్యాగింగ్-ఫ్రీ'గా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. టైమ్ టేబుల్ ప్రకారం క్లాస్‌వర్క్ నడుస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ వెంట వైస్ ప్రిన్సిపాల్ రఘురాం ఉన్నారు.



కిన్నెర హాస్టల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎంఈఓ హరిచందర్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాలానగర్ మండల విద్యాధికారి హరిచందర్ ఆకాంక్షించారు. ఓల్డుబోయినపల్లిలోని హస్మత్‌పేట ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాలానగర్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు పోషకాహారం అందించే కార్యక్రమంలో భాగంగా త్వరలో రాగిజావ అందజేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతీ ఒక్కరూ సమయ పాలన పాటిస్తూ ఏకాగ్రతతో చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎంఈఓ విద్యార్థులకు సూచించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ హరిచందర్

కుంగిన మ్యాన్‌హోల్

గాజులరామారం సర్కిల్ మెట్‌కానిగూడ మెయిన్‌రోడ్డులో మ్యాన్యుహోల్ కుంగిపోవడంతో వాహనాదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

- షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి



పగిలిన పైపులైన్.. తాగునీరు రోడ్డు పాలు

జీడిమెట్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వాటర్‌వర్క్స్ అధికారుల నిర్లక్ష్యంతో తాగు నీరు రోడ్డు పాలవుతోంది. సుభాష్‌నగర్ డివిజన్ సాయి బాబానగర్ కృషికాలనీలో పైపులైన్ పగిలి తాగునీరు రోడ్డుపై పారుతోంది. వాటర్ వర్క్స్ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని స్థానికులు అంటున్నారు. పైపులైన్‌కు మరమ్మతు చేసి తాగునీరు వృథాకాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు

విద్యుదాఘాతంతో కూలీ మృతి



గోపి మృతదేహం

దుండిగల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో కూలీ మృతి చెందాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా, మల్యాల గ్రామానికి చెందిన గోపి(34), స్వామి, సుధాకర్ బతుకుదెరువు కోసం కుటుంబ సభ్యులతో కలిసి నాలుగేళ్ల క్రితం నగరానికి వచ్చారు. నాగోల్‌లో ఉంటూ కూలిపనులు చేసుకొని జీవిస్తున్నారు. సోమవారం గండిమైసమ్మలో పనికి వచ్చారు. సారెగూడెం వెళ్లే రోడ్డులో హెచ్‌బీ పెట్రోల్ బంక్ పక్కన డ్రైనేజీ పైపులైన్ కోసం తవ్వుతున్నారు. గోపి(34) గడ్డపారతో తవ్వుతుండగా స్వామి మట్టి ఎత్తుతున్నాడు. గోపీ తవ్వుతుండగా గడ్డపార భూమిలో ఉన్న విద్యుత్ కేబుల్‌కు తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మేస్త్రి సుధాకర్, ఏడీతోపాటు లైన్‌మన్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి భార్య, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షాపులోకి దూసుకెళ్లిన కారు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి షాపులోకి దూసుకెళ్లిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాహుల్ అనే వ్యక్తి కారును వేగంగా డ్రైవ్ చేస్తూ సోమవారం తెల్లవారు జామున 4.47 గంటలకు సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ రోడ్డులో వెళ్తున్నాడు. కారు అదుపు తప్పడంతో బజార్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫ్యాషన్ సిటీ) షాపులోకి దూసుకెళ్లడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. షాపు యాజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాండు బస్తీలో ఆటో రిక్షా స్టాండ్ ప్రారంభం

జీడిమెట్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పాండు బస్తీలో ఏర్పాటు చేసిన ఆటోరిక్షా స్టాండ్‌ను మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలను స్టాండ్‌లో నిలపటం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడదన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బీసీలకు అండగా కాంగ్రెస్

● పార్టీ సీనియర్ నాయకుడు గణేశ్‌నేత

హైదర్‌నగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ బీసీలకు అండగా ఉంటుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేశ్‌నేత అన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కృషి చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ-కేవైసీ తప్పనిసరి : సివిల్ సప్లై అధికారి కల్యాణ్

బాలానగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరుకులు పొందేందుకు ఈ-కేవైసీ తప్పనిసరి అని బాలానగర్ సివిల్ సప్లై అధికారి కల్యాణ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ పునః ప్రారంభమైందని, ఈ నెల 15 వరకు రేషన్ పంపిణీ చేస్తామని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 18.65లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని, 13.19 లక్షల మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారని తెలిపారు. మిగతా వారు త్వరగా రేషన్ డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని అధికారి కల్యాణ్ సూచించారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించినట్లు నిర్వాహకులు ఉమాదేవి తెలిపారు. ఉమాశ్రీవాణి కళానికేతన్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ కమలాప్రసన్ననగర్‌లో ఆదివారం రాత్రి శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉమాదేవి మాట్లాడుతూ భావి తరాలకు నాటకాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాకారుల నైపుణ్యాన్ని గుర్తిస్తూ ప్రభుత్వాలు వీలైన సమయాల్లో నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు.